క్లుప్తంగా

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని


దుర్గాభవానిని అభినందిస్తున్న యాజమాన్యం

మధిర: జాతీయస్థాయి అండర్ 17 బాలికల రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఆత్కూరు సమీపంలోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థిని సీహెచ్.దుర్గా భవాని ఎంపికైనట్టు కరస్పాండెంట్ బి.అంజన్‌బాబు తెలిపారు. ఆదివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కల్లూరులో జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల బాలికల జట్లు పాల్గొనగా జిల్లా జట్టు తరుపున శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థిని సీహెచ్ దుర్గాభవాని టీం కెప్టెన్‌గా జిల్లా జట్టులో గెలుపులో కీలకపాత్ర పోషించింది. ఈ ప్రతిభను గుర్తించిన రాష్ట్ర పరిశీలకులు జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు తెలంగాణ జట్టులోకి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా దుర్గాభవానిని పాఠశాల డైరెక్టర్ చందు, పీఈటీ శివ తదితరులు అభినందించారు.

కవి సమ్మేళనంలో బుచ్చయ్య ప్రతిభ

మధిర: కవి సమ్మేళనంలో కృష్ణాపురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి, రచయిత రావిరాల బుచ్చయ్య ఉత్తమ ప్రతిభ చాటారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారత్ కల్చర్ అకాడమీ తెలుగు టెలివిజన్ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతి స్టేడియంలో శనివారం నిర్వహించిన కవి సమ్మేళనంలో మణిపూర్ మహిళా మారణకాండ అనే సమకాలీన అంశంపై ఆయన కవితా గానం చేశారు. ఈ మేరకు బుచ్చయ్యను నిర్వాహకులు జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సన్మానించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ రాములు అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి సబ్‌స్టేషన్‌లో పరిధిలో ఉన్న విద్యుత్‌లైన్ల మరమ్మతుల దృష్ట్యా సోమవారం ఉదయం 9 గంటల నుంచి 11 వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు కుర్నవల్లి సెక్షన్ ఏఈ దారా కృష్ణకాంత్ ఒక ఆదివారం ప్రకటనలో తెలిపారు. కుర్నవల్లి, కలకొడిమ, బస్వాపురం, గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

ఏన్కూరు: ఈ నెల 15న ఖమ్మం(ఒయాసిస్) ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు, ఖమ్మం టౌన్ అధ్యక్షుడు తురక నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు నామా ఏసురత్నం పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని లింగన్నపేట గ్రామంలో మాల మహానాడు జనరల్‌బాడీ సమావేశం దుంపల సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించారు. వెంకటేశ్వర్లు, తంబళ్ల బాలస్వామి, బుద్ద వెంకయ్య, తంబళ్ల చినజానయ్య, రెంటపల్లి పుల్లయ్య, హరికోట కల్యాణ్, తంబళ్ల రవి, నరసింహారావు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

మధిర: మధిర పట్టణంలోని పేద కుటుంబాలకు ఆదివారం ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. సామాజిక సేవకుడు, ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారి పుల్లఖండం చంద్రశేఖర్ ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసిన దుప్పట్లను స్థానిక ఆజాద్ రోడ్‌లోని కొండయ్య నివాసంలో పలువురికి అందజేశారు. లంకా సేవా ఫౌండేషన్ వలంటీర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

కారేపల్లి: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని, సర్వేతో సంక్షేమ పథకాలకు కోత విధిస్తారనే అపోహలను ప్రజలు నమ్మొద్దని టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అన్నారు. ఆదివారం మండలంలోని విశ్వనాథపల్లి పంచాయతీ రామలింగాలపల్లి చేపడుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. నాయకులు పురం గోవర్ధన్ ఉన్నారు.

త్యాగాలు వృథాకావు

కొణిజర్ల: పీడిత అణగారిన ప్రజలకోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలు వృథాకావని అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు డేవిడ్‌కుమార్ అన్నారు. మండలంలోని రామనరసయ్యనగర్‌లో ఆంగోత్ బాషా అధ్యక్షతన నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో వారు పాల్గొని ప్రసంగించారు. కోలా లక్ష్మీనారాయణ, బజ్జూరి వెంకట్రామిరెడ్డి, విప్లవ్‌కుమార్, పరకాల లక్ష్మి, కోలా స్వప్న, షేక్ ఖాసీం, బాణోత్ కిషన్, భూక్యా శంకర్, పఠాన్ ఖాసీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పునాదుల్లోనే కార్యాలయం..!

నిధులు లేక నిలిచిపోయిన ఎస్ఈ భవన నిర్మాణం

- రూ.2.20 కోట్లు మంజూరైనా విడుదల కాని వైనం..
- పక్కా భవనాలు లేక రేకుల షెడ్లలో విధుల నిర్వహణ


పిల్లర్ల స్థాయిలోనే నిలిచిపోయిన ఇరిగేషన్ ఎస్ఈ కార్యాలయ భవనం

కల్లూరురూరల్: కల్లూరు డివిజన్ కేంద్రంలోని జల వనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ కార్యాలయ భవన నిర్మాణం పునాదుల్లోనే ఆగిపోయింది. ఎస్ఈ కార్యాలయ భవన నిర్మాణానికి గత ప్రభుత్వంలో రూ.2.20 కోట్లు మంజూరవ్వగా 2023 ఏప్రిల్‌లో అప్పటి మంత్రులు తన్నీరు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఎన్ఎస్పీ ప్రాంగణంలో శిథిలావస్థకు చేరిన పాత రేకుల షెడ్డును తొలగించి సుమారు ఎకరం స్థలంలో జల వనరుల శాఖ సూపరింటెండెంట్ కార్యాలయ భవనం కోసం కేటాయించారు. ఈ భవన నిర్మాణాలకు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ భవనం నిర్మించే ప్రాంతాన్ని చదును చేసి ఆ ప్రాంతంలో భవనాలకు సంబంధించి పునాధుల స్థాయి వరకు నిర్మాణాలు చేపట్టాడు. ఈలోగా అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రావడం ఎన్నికలు జరగటంతో ప్రభుత్వం మారిపోయింది. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో భవన నిర్మాణాలకు సంబంధించి బిల్లులు మంజూరు కాకపోవటంతో కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు నిలిపివేసి వెళ్లిపోయాడు. దీంతో ఈ భవన నిర్మాణం కోసం పునాధుల స్థాయిలో వేసిన స్టీల్ రాడ్లు, ఇనుపచువ్వలు తుప్పుపట్టిపోతున్నాయి. ఈ విషయమై సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇంత వరకు నిధులు విడుదల కాకపోవటంతో పనులు ఆదిలోనే నిలిచిపోయాయి.

పాతరేకుల షెడ్లలోనే నిర్వహణ..

కల్లూరు ఎన్ఎస్పీలో 40 ఏళ్ల క్రితం నిర్మించిన పురాతన రేకుల షెడ్లలోనే ప్రస్తుతం ఎస్ఈ, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్, ఏఈఈ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. కాలం చెల్లిన ఈ రేకుల షెడ్లలో అధికారులు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. శిథిలావస్థకు చేరిన ఈ షెడ్లు ఎప్పుడు కూలిపోతాయోనని అధికారులు, సిబ్బంది భయపడుతున్నారు. అసౌకర్యంగా ఉన్నప్పటికీని అధికారులు ఇబ్బంది పడుతూ తమ విధి నిర్వహణను కొనసాగిస్తున్నారు.

బడ్జెట్ ఉన్నా విడుదల కాని నిధులు..

రాష్ట్ర ఇరిగేషన్ శాఖలో కోట్లాది రూపాయల బడ్జెట్ ఉన్నప్పటికీ ప్రధాన కార్యాలయాల నిర్మాణాలకు మంజూరు చేసిన నిధులు కూడా విడుదల చేయకపోవడం శోచనీయం. గత ప్రభుత్వంలో టెండరు వేసి నిధులు కూడా మంజూరు అయినప్పటికీ ప్రభుత్వం మారగానే నిధులు నిలిచిపోవడం గమనార్హం. ఇరిగేషన్ శాఖకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నటికీ కార్యాలయ భవనాల నిర్మాణాలకు నిధులు ఎందుకు విడుదల చేయటం లేదో తెలియని పరిస్థితి.

పది మండలాల పర్యవేక్షణ..


రేకులషెడ్లలో నిర్వహిస్తున్న కార్యాలయం

కల్లూరులోని జల వనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం నుంచి జిల్లాలోని 10 మండలాలకు ఇక్కడి నుండే పర్యవేక్షణ చేస్తుంటారు. వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, మధిర, బోనకల్, ఎర్రుపాలెం, ముదిగొండ, చింతకాని మండలాల మండల శాఖ ప్రాంతీయ కార్యాలయాల పరిరక్షణ ఇక్కడ నుండి చేస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన కేంద్ర కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడం పట్ల ఈ ప్రాంత రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కల్లూరులో అసంపూర్తిగా నిలిచిపోయిన జలవనరుల శాఖ కార్యాలయ భవనాన్ని పూర్తి చేయాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి


సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ నరసింహారావు

చింతకాని/బోనకల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీఓ నర్సింహారావు ఎన్యూమరేటర్లకు సూచించారు. చింతకాని, బోనకల్ మండల పరిధిలోని గ్రామాల్లో చేస్తున్న సర్వేను ఆర్డీఓ ఆదివారం పరిశీలించారు. సర్వేలో కుటుంబ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని తెలిపారు. సర్వేకు సంబంధించి ఎన్యూమరేటర్లకు తగు సలహాలు, సూచనలు చేశారు. చింతకాని మండలంలోని పందిళ్లపల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి కొత్తగా ఓటరు నమోదుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతకానిలో తహసీల్దార్ కూరపాటి అనంతరాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రఘు, బోనకల్‌లో తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీఓ రమాదేవి, ఎంపీఓ వీవీఎస్ శాస్త్రి, ఆర్ఐ లక్ష్మణ్, సీనియర్ అసిస్టెంట్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలో సమగ్ర కుటుంబ, కులగణన సర్వే రెండో రోజు జరిగింది. ఎంపీఓ కె.శ్రీదేవి, ఆర్ఐ భాస్కర్ తదితరులు పర్యవేక్షించారు.

ఉమ్మడి కుటుంబాలను విడివిడిగా సర్వే చేయాలి


మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబసర్వేలో ఒకే ఇంట్లో నివాసం ఉంటున్న వివాహాలు జరిగిన వారి వివరాలు, ఒంటరి మహిళల వివరాలను విడివిడిగా సర్వే చేసి నమోదు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. వైరాలోని బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో ఆదివారం నిర్వహించిన స్టడీ సర్కిల్లో ఆయన మాట్లాడారు. కుటుంబ సర్వే వివరాలలో ఉన్న పలు ప్రశ్నాలపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని, ప్రభుత్వం నూతన సంవత్సరం లోపు రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. మాజీ ఎంపీపీ స్టడీ సర్కిల్ కన్వీనర్ బొంతు సమత, తోట నాగేశ్వరరావు, పారుపల్లి చంద్రశేఖర్‌బాబు, పారుపల్లి కృష్ణారావు, నారికొండ అమరేంద్ర, వడ్లమూడి మధు తదితరులున్నారు.

'దేశం ఆర్థిక దివాళా..'


మాట్లాడుతున్న సోమయ్య

కారేపల్లి: దేశంలో ఆర్థిక దివాళాకోరు విధానం నడస్తోందని, పెట్టుబడిదారీ వ్యవస్థల దోపిడీ సమాజాన్ని అంతం చేసే శక్తి కమ్యునిస్టులకు మాత్రమే ఉందని సీపీఎం రాష్ట్ర నాయకులు సోమయ్య అన్నారు. కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో సీపీఎం మండల మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం సింగరేణి మండల కార్యదర్శిగా కె.నరేంద్రతో పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మూడ్ శోభన్, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, తాళ్లపల్లి కృష్ణ, నాయకులు దేవప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం


కొణిజర్ల: సభ్యత్వాలు అందజేస్తున్న హేమంతరావు


బోనకల్: సభ్యత్వం అందజేస్తున్న ప్రసాద్

కొణిజర్ల: ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు విమర్శించారు. సీపీఐ 100 సంవత్సరాల వేడుకల్లో భాగంగా మండల కేంద్రం కొణిజర్లలో ఆదివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురు నాయకులకు సభ్యత్వాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ గ్రామాన సీపీఐని తిరిగి బలోపేతం చేయడానికి కార్యకర్తలు అలుపెరగకుండా కృషి చేయాలన్నారు. దొండపాటి రమేష్, స్వర్ణ రమేష్, సోమయ్య, సత్యనారాయణ, వెంకయ్య, శ్రీను, ప్రసాద్, సైదులు, రజాక్, కిషన్‌రావు, వీరేష్, లక్ష్మయ్య, వెంకటేశ్వరు పాల్గొన్నారు.

బోనకల్: దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీలు ఉంటాయని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, ముష్టికుంట్ల గ్రామాల్లో పార్టీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరావు, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, నరసింహారావు,రామారావు, రమేష్, పవన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తల్లాడ: సీపీఐ ఏర్పడి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ సభ్యత్వాలను విస్తృతంగా చేర్పించనున్నట్లు సీపీఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

సన్మానం


గాబ్రేలును సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

ఎర్రుపాలెం: కళాకారుల సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన జమలాపురం గ్రామానికి చెందిన ముల్లంగి గాబ్రేలును ఆదివారం మండలకేంద్రంలో నవతరం సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కూరపాటి ప్రభాకర్, నవతరం కార్యదర్శి మేకల రమేష్, ఉపాధ్యక్షుడు గద్దల శ్రీనివాసరావు, ముత్యాలరావు, మేసగోగు యాకోబు, ముల్లంగి రత్నకుమార్, ఉప్పెల్లి జాన్, నంద్రు పురుషోత్తం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల చేయూత

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు అద్దంకి వీరయ్య ఇటీవల పని ప్రదేశంలో గోడ కూలి కాళ్లు విరగగా గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుళ్లు వీరయ్య వైద్య ఖర్చులకు ఆదివారం రూ.25 వేలు ఆర్థిసాయం అందజేశారు. ప్రసాద్, విష్ణు, రాంప్రసాద్, గోపాల్‌రావు, సైదులు, ముత్యాలరావు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

నేత్రదానం

వైరారూరల్: మండలంలోని గన్నవరం గ్రామానికి చెందిన కొణతలపల్లి రంగమ్మ శనివారం మృతిచెందగా కుటుంబసభ్యులు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో రంగమ్మ నేత్రలను నేత్ర నిధికి దానం చేశారు. నేత్రనిధి వైద్యులు రంగమ్మ నేత్రాలను సేకరించి కుటుంబ సభ్యులను అభినందించారు.

కొనుగోలు కేంద్రాల్లో మద్దతుధర

- ఎమ్మెల్యే రాగమయి


తల్లాడ: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

తల్లాడ: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ వడ్లను విక్రయించుకొని బోనస్‌తో పాటు మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మండలంలోని కొత్త మిట్టపల్లి గ్రామంలో ఆదివారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రాగమయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగదేవిపాడు సొసైటీ అధ్యక్షులు తూము వీరభద్రారావు, నాయకులు కాపా సుధాకర్, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, మువ్వా రోశయ్య, మీర్జా మహబు, సామినేని రామప్పారావు, మాగంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


సత్తుపల్లిరూరల్: రేజర్లలో..

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కొప్పుల రాఘవరెడ్డి, భూమా నాగిరెడ్డి, శ్రీనివాసరావు, రామ్మోహన్, బాలకృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, జక్కుల ప్రభాకర్, ఐకేపీ ఏపీఎం సుబ్బారావు, ముత్తయ్య, మల్లేశ్వరి, సరోజిని, ప్రసాద్, విజయ్‌దుర్గ, లక్ష్మీ, సౌజన్య, నాగమణి, జమున, భవాని పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు అండగా..

- ఎమ్మెల్యే రాందాస్‌నాయక్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కొణిజర్ల: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందజేస్తున్న గ్రామీణ వైద్యులకు సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్‌నాయక్ అన్నారు. ఆదివారం కొణిజర్లలోని శ్రీ రామకల్యాణ మండపంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభ జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ వైద్యులకు గుర్తింపు కోసం వైద్యారోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహతో మాట్లాడి అర్హులైన వారికి గుర్తింపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, నాయకులు సూరంపల్లి రామారావు, సొసైటీ వైస్‌చైర్మన్ నెల్లూరి రమేష్, కొణతం ఉమాశంకర్, సంఘం కొణిజర్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సున్నం రామారావు, దేవరాజ్, నాయకులు నాగేందర్, తుడుం సురేష్, సైదులు, బ్రహ్మం, మణికుమార్, సత్యనారాయణ, వెంకటరామయ్య, శ్రీను, వైద్యులు శీలం పాపారావు, రాముగౌడ్, న్యాయవాది మేకల సుగుణాకర్‌రావు పాల్గొన్నారు.

కార్తీక దీపోత్సవం


మధిర: దీపాలు వెలిగిస్తున్న మహిళలు

మధిర: కార్తీకమాసం సందర్భంగా పట్టణంలోని గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ భవనంలో బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు కప్పగంతుల పట్టాభి రామశర్మ, మాదిరాజు దుర్గా ప్రసాద్, రాజేశ్వర ప్రసాద్, శ్రీనివాసరావు, హరిబాబు, అంకురం శాస్త్రీ ఉన్నారు.

ఆకాశ దీపానికి పూజలు..

సత్తుపల్లిరూరల్: కార్తీకమాసం సందర్భంగా పట్టణంలోని గీతాజ్ఞాన మందిరంలో ఆకాశ దీపానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు నిర్వాహకులు వెంకటేశ్వరరావు, వెంకటనర్సయ్య, శారద, కొత్తూరు రాజా, రాఘవయ్య భక్తులు పాల్గొన్నారు.


సత్తుపల్లిరూరల్: గీతాజ్ఞాన మందిరంలో..


ఏన్కూరు: రామాలయంలో హోమం..

గాయత్రీ హోమం

ఏన్కూరు: స్థానిక రామాలయంలో ఆదివారం గాయత్రీ పరివార్ వారి సహకారంతో విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో గాయత్రి హోమం ఘనంగా నిర్వహించారు. లోక కల్యాణార్థం హోమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం గోపూజ నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మధిర: సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి ప్రత్యేక క్యాంపెయిన్‌లో భాగంగా మధిర పట్టణంలో ఏర్పాటుచేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

ఓటర్ల జాబితా సవరణపై అవగాహన

బోనకల్: మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో ఓటర్ల జాబితా సవరణపై అవగాహన ఆదివారం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీవీఎస్ శాస్త్రి, ఆర్ఐ లక్ష్మణ్, ఉపేందర్ పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

కల్లూరు: మాలదాసరి సంఘం మండల అధ్యక్షుడిగా గుంటక మోహనదాస్ ఎన్నికయ్యారు. కల్లూరులో ఆదివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జు సుధాకర్, జిల్లా అధ్యక్షుడు పట్టయ్య, జిల్లా కార్యదర్శి కనపర్తి గిరిబాబు, శ్రీనివాసదాసుల ఆధ్వర్యంలో కమిటీ ఎన్నికున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా గుంటక మోహనదాసు, ఉపాధ్యక్షుడిగా జి.పుల్లారావు, ప్రధాన కార్యదర్శిగా దశరథ్, కార్యదర్శిగా వెంకటదాసు, కోశాధికారిగా మురహరి, ప్రచార కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శులుగా పుల్లమ్మ, విజయలక్ష్మిలు ఎన్నికయ్యారు.

ఘనంగా వనసమారాధనలు

సత్తుపల్లిటౌన్: అన్ని రంగాల్లో పద్మనాయక వెలమ కులస్తులు రాణించాలని మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. సత్తుపల్లిలోని అయ్యగారిపేట రోడ్డులోని మామిడితోటలో ఆదివారం పద్మనాయక వెలమసంఘం ఆధ్వర్యాన కార్తీక వనసమారాధన నిర్వహించారు. సంఘం ఆలిండియా ఉపాధ్యక్షురాలు గోన శ్రీలత, చింతల ఉదయశ్రీ,, దామెర రంగారావు, జిల్లా అధ్యక్షుడు సాగి వెంకటేశ్వరరావు, దామెర రమేష్, తుమ్మూరు శ్రీను, తాండ్ర శ్రీనివాసరావు, కోటగిరి సుధాకర్ బాబు, ఆనందగజపతి, తాండ్ర రాంబాబు, దీపిక యుగంధర్, రామకృష్ణ, దివాకర్, వెంకటేశ్వరరావు, జయదీప్, అమరవరపు విజయనిర్మల, రవికుమార్ పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ సంఘం ఆధ్వర్యంలో..

సంత్‌సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యాన కిష్టారం సత్తెమ్మగుడి ప్రాంగణంలో కార్తీక వన సమారాధన నిర్వహించారు. గుగులోతు రామకృష్ణ, దారావత్ నాగరాజు, అనంతరాములు, రాజు, రమేష్, బాలాజీ, వీరన్న, భద్రు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలోని వేంసూరురోడ్డులోని మెట్టాంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యాన కార్తీక వనసమారాధన నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి, శ్రీనివాస్, పద్మారావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, లక్ష్మణ్‌రావు, పుల్లయ్య, రత్తయ్య, కేశవరావు, శ్రీనివాసరావు, దుర్గారావు, డాక్టర్ దామోదర్ పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సామూహిక పూజలు నిర్వహించి సహపంక్తి భోజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నూతన సంఘం అధ్యక్షుడిగా పిల్లలమర్రి నాగేశ్వరరావు, 11 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాయకులు నాగేశ్వరరావు, ఆకెన నారాయణ, వెంకటేశ్వర్లు, విద్యాసాగర్ ఉన్నారు.

ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో..

మధిర: ఆత్కూరు సమీపంలోని మామిడి తోటలో ఆర్యవైశ్యుల వనసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క మాట్లాడగా మిరియాల రమణ గుప్తా, కోనా ధని కుమార్, రంగా శ్రీనివాసరావు, సిద్దంశెట్టి సందీప్, వనమా కిరణ్, వంగవీటి రాజశేఖర్, పల్లపోతు ప్రసాదరావు, ఇరుకుల్ల సురేష్, చల్లా సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కుమార్ నెహ్రూ, కరివేద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


సత్తుపల్లిటౌన్: ప్రసాదరావును సన్మానిస్తున్న వెంకటప్రతాప్ అప్పారావు తదితరులు


మధిర: సహపంక్తి భోజనం చేస్తున్న మల్లు నందిని, సంఘం నాయకులు


బోనకల్: వెంకటనారాయణను సన్మానిస్తున్న సంఘం నాయకులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990
వైరా ఐ. రాందాస్ - 98898 81843
మధిర వీరబాబు - 98498 64638
సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
రవికుమార్ - 99499 27792
ఎన్. జయరాజు - 96528 68642